

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం 27 ఏప్రిల్ 2025 6 పేజీలు




### ఆధార్ తరహాలో భూకమతాలకు

# భూదార్ సంఖ్య కేటాయింపు

**- ఏటా భూ రికార్డుల ఆధునీకరణ**

**- రైతులకు ఉచిత న్యాయ సేవలు**

**- భూభారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ వెల్లడి**




**సూర్య మాక్లూర్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి (ఆర్.ఓ.ఆర్ - 2025) నూతన చట్టం ద్వారా భూ వివాదాలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం ఆధార్ తరహాలోనే భూ కమతాలకు భూదార్ నెంబర్లను కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు.నిర్దిష్ట గడువులోపు భూ సమస్యలు పరిష్కారం అయ్యేందుకు ఈ చట్టం ఎంతగానో దోహద పడుతుందని అన్నారు. నిజామాబాద్ జిల్లా మాక్లూర్, నందిపేట, మండల కేంద్రాలలో శనివారం భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ హాజరై భూభారతి చట్టంతో రైతులకు కలిగే ప్రయోజనాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సవివరంగా తెలియజేశారు. ఇదివరకు అమలులో ఉన్న ధరణితో పోలిస్తే,రైతు ప్రయోజనాలే ధ్యేయంగా ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని అన్నారు. భూధార్ నెంబర్ కేటాయిపు వల్ల భూ ఆక్రమణలకు, అనవసర వివాదాలకు అవకాశం ఉండదని, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు, భరోసా లభిస్తుందని అన్నారు. భూముల రికార్డులలోని పొర పాట్లను పరిష్కరించేందుకు ధరణిలో అవకాశం ఉండేది కాదని, ప్రస్తుతం భూభారతి చట్టం ద్వారా అలాంటి సమ స్యలు పరిష్కరించుకునే వెసులుబాటు కల్పిస్తూ నూతన చట్టంలో అవకాశం కల్పించారని తెలిపారు. ఈ చట్టం అమలులోకి (మిగతా 2లో)



# పక్కా గృహమే ప్రభుత్వ లక్ష్యం

**- బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య- బాన్సువాడ.**

నిరుపేదలు గుడిసెల్లో ఉండకూడదని, పక్కాగృహాలే లక్ష్యంగాప్రభు త్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ గృహాల పేరిట లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలు అందిస్తూ చేయూతనిస్తున్నామన్నారు. శనివారం బాన్సువాడ పట్నంలోని పోచారంస్వగృహంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులకు చెక్కులు అంద జేశారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా నిరుపేదల ందరికీ. ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా పక్కా గృహాలు నిర్మించు కోవడానికి ఎంపిక చేస్తున్న మన్నారు. బాన్సువాడ నియోజకవర్గం లో నిరుపేదలందరూ పక్కా గృహాల్లో ఉండేలా, పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు. బీర్కూరు మండల కేంద్రానికి చెందిన 45 మంది లబ్ధిదారులకు 37,70,935 రూపాయల చెక్కులు ఈరోజు అందించామన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు ఎజాజ్, రఘు, శశికాంత్, బాబా, సందీప్ పటేల్,యామరాములు, బోయిని శంకర్, బీర్కూరు మండల ప్రజాప్రతినిధులు లబ్ధిదా రులు పాల్గొన్నారు.

# నడి రోడ్డుపై తెగిపడిన విద్యుత్ వైర్లు

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ నగరంలో రోడ్డు పై విద్యుత్ తీగలు తెగి పడ్డాయి దింతో వెంటనే ట్రాఫిక్ పోలీసులు స్పందించి ప్రయాణికులకు ప్రమాదం జరగ కుండా చూసారు. వివరాల్లోకి వెళ్తే నగరం లోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఎదుట శుక్ర వారం సాయంత్రం 11kvరెండు వైర్లు ఆకస్మాత్తుగా తెగి రోడ్డుపై పడ్డాయి. స్పందించిన ట్రాఫిక్ సీఐ ప్రసాద్ రోడ్డుకు ఇరు వైపులా బారికేట్లు ఏర్పాటు చేయించారు. రాకపోకలను నిలిపి వేశారు. దింతో పెను ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు.



# ప్రధాన న్యాయమూర్తిని కలిసిన న్యాయవాదులు

**సూర్య వేల్పూర్**

2లో



### మీసేవ కేంద్రాలలో భూభారత్ సమస్యలపై

# దరఖాస్తులు సమర్పించుకోవచ్చు

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

14 ఏప్రిల్ 2025 నుండి మీ సేవా కేంద్రంలో భూ సమస్యలపై దరఖాస్తు సమర్పిస్తే భూ భారతి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా శనివారం బీబీపేట్, దోమకొండ మండల కేంద్రంలోని రైతువేదిక లలో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని . చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో (మిగతా 2లో)



# వచ్చే నెల మే 20న దేశవ్యాప్త సమయం విజయవంతం చేయండి

## - సిపిఎం కార్యదర్శి చంద్రశేఖర రావు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

మే నెల 20వ తేదీన దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయండి పాలడుగు సుధాకర్ సిఐటి ఉపాధ్యక్షుడు ఈరోజు కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిఐటియు అన్ని రంగాలతో సన్నగా సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 20వ తేదీన సిఐటియు దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశానికి కే చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి అధ్యక్షత వహించారు పాలడుగు సుధాకర్ గారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు సంవత్సరాల క్రితం పెట్టుబ డుదారుల కార్పొరేట్ సంస్థల ప్రయోజనం కోసం పార్లమెంట్లో లేబర్ కోడ్ ను ఆమోదించు కున్నది దేశ కార్మిక వర్గం వాటిని వ్యతిరేకిస్తూ సమ్మెతో పాటు అనేక ఆందోళన పోరాటంతో వాటిని పతికించడంతో దేవకొలను అమలు చేయలేకపోయింది గత పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ తగ్గినప్పటికీ తన మిత్రపక్షలందతో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్పొరేట్




మిత్రుల కోసం కార్మిక వర్గం ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులను హరిస్తున్నది దేశీ సంపదలను దోచిపెట్టడానికి కార్పొరేట్ మతోన్మాద ఏజెంట్లు అమలు చేస్తున్నది లేబర్ కోడుల అమలను భారత కార్మిక వర్గం అనుమతించబోదని మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక 2025 మే 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు అన్ని రంగాల కార్మికులు ఆశ అంగన్వాడి మున్సిపల్ గ్రామపంచాయతీ ఆటో ట్రాన్స్పోర్ట్ పాల్గొనాలని నాలుగు లేబర్ కోడ్ల్ అమలు రద్దు చేయాలి ప్రభుత్వంరంగా సంస్థ ప్రైవేటీకరణ ఆపాలి కాంట్రాక్టర్ విధానం రద్దుచేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల పర్మినెంట్ చేయాలి అన్ని రంగాల ఉద్యోగులకు 26 వేల uరూపాయలు అమలు చేయాలి pf esi చట్టాలతో వైద్య సదుపాయం ప్రమాద బీమా గ్రావిటీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ లాంటి సదుపాయాలు కల్పించాలి కార్మికుల కొంత మేరకైన రక్షణ కల్పిస్తున్న 29 చట్టాలను అమలు చేయాలి అన్ని రంగాల కార్మికులకు వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి ఇవ్వాలి . అన్ని రంగాల కార్మికులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు epf.ఈఎస్ఐ ఇవ్వాలి తదితర తరా న్యాయమైన డిమాండ్ల కోసం కార్మికులందరూ ఈ సమ్మెను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకట్ గౌడ్ సురేష్ గొండ కే రాజనర్సు ఇతర రంగా కార్మికులు మున్సిపల్ మహబూబ్ దీవెన సంతోష్ నడిపి నరసవ్వ జీ నర్సింలు కాట్రాల ప్రభు ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రాజశ్రీ అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు బాబాయ్ అక్క సునంద తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం కేంద్రమును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మరియు టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి గారి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మరియు ఇంచార్జ్ అదనపు కలెక్టర్ చందర్ నాయక్ ముఖ్య అతిథులుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు ఏర్పాటు చేసిన అంబలి మరియు చలివేంద్రం కేంద్రమును కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది..అనంతరం ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ గారు మాట్లాడుతూ కామారెడ్డి కలెక్టరేట్లో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని ఇట్టి సందర్భంగా పలు సమస్యలపై ఫిర్యాదు చేయడానికి వచ్చే




ప్రజలకు టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం మరియు అంబలి కేంద్రం వారి యొక్క దాహం తీర్చడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని అదేవిధంగా టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో చలివేంద్రం మరియు అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం అనేది చాలా గొప్ప విషయమని అదేవిధంగా ఇట్టి కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తున్న టిఎన్జీవోస్ సంఘానికి అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చలివేంద్రం మరియు అంబలి కేంద్రం ను టీఎన్జీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం టీఎన్జీవోస్ జిల్లా శాఖ యొక్క ఆనవాయితీగా వస్తుందని.ఇట్టి చలివేంద్రం మరియు అంబలి కేంద్రం ఏర్పాటు చేయడానికి ప్రోత్సహిస్తున్న జిల్లా కలెక్టర్ గారికి మరియు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.

ఇట్టి కార్యక్రమంలో.జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి.కార్యదర్శి ఎం నాగరాజు. సహాధ్యక్షులు ఎం చక్రధర్. కోశాధికారి ఎం దేవరాజు.ఉపాధ్యక్షులు యు సాయిలు, జె. శ్రావణ్ కుమార్, బి లక్ష్మణ్, రాజమణి, బి రాజేశ్వర్ జాయింట్ సెక్రెటరీలు రమణ, ఖదీర్, రాజమణి మరియు రాజారెడ్డి.ఉపాధ్యక్షులు ఎం కిషన్TAMSA రాష్ట్ర కోశాధికారి కె శివకుమార్. సమీకృత జిల్లా కార్యాలయపు ఉద్యోగులు పాల్గొన్నారు

## దొంగతనం కేసులో ముగ్గురి అరెస్ట్

**సూర్య- నవీపేట్**



వృద్ధురాలి కండ్లలో కారం చల్లి దొంగతనానికి పాల్పడ్డ ముగ్గురిని అరెస్టు చేసి, బంగారాన్ని స్వాధీన పరుచుకొని రిమాండ్ కు తరలించినట్లు నార్త్ రూరల్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. ముప్కాల్ మండలం కంజర్ గ్రామానికి చెందిన కలిసి కూలి పని చేసే కాలూర్ లత (41) పంతుల విజయ (30) ఈర్ల సాయికుమార్ఏ సాయి (26) ముగ్గురు కలిసి ఈ నెల 24న సాయంత్రం కంజర్ గ్రామంలో కల్లు తాగుతూ సులభంగా డబ్బులు సంపాదించే మార్గాలను అన్వేషిస్తుండగా షేర్ చాట్ లో మహిళను కత్తితో బెదిరించి కండ్లలో కారం చలి మెడలో నుండి బంగారం దొంగతనం చేసిన వీడియోని చూసిన తర్వాత దొంగతనమే సరైన మార్గమని నిర్ణయించుకున్నారు. కాలూరి లత తల్లి గారి గ్రామం నాళేశ్వర్ కావడంతో శుక్రవారం నవీపేట్ లో కూరగాయల సంత ఉంటుందనే విషయాన్ని లత ద్వారా తెలుసుకుని ముగ్గురు కలిసి నవీపేట్ బస్టాండ్ లో అవకాశం కోసం ఎదురుచూస్తుండగా నారాయణపూర్ గ్రామానికి చెందిన రాచర్ల కిష్టాబాయి(60) మహారాష్ట్రలో బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తూ నవీపేట్ బస్టాండ్ లో బస్సు దిగి మూత్రశాలలోకి వెళ్లడాన్ని గమనించిన లత, విజయ ఆమె వెంట మూత్రశాలలోకి వెళ్లి కత్తితో బెదిరించి, కండ్లలో కారంపొడి చల్లి వృద్ధురాలి మెడలో గల పుస్తెల గుండ్లు మరియు పడిగెలు తీసుకొని పారిపోయారని ఆయన తెలిపారు. బాధితురాలు రాచర్ల కిష్టబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుల నుండి 10 గ్రాముల బంగారు గుండ్లు, మూడు సెల్ ఫోన్ లు, నేరానికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించామని తెలిపారు. కేసును తొందరగా చేదించిన ఎస్సై వినయ్ కుమార్ తో పాటు సిబ్బందిని ఆయన అభినందించారు.

## వరంగల్లో కేసీఆర్ తలపెట్టిన సభను విజయవంతం చేయాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



వరంగల్ లో నిర్వహిస్తున్న టిఆర్ఎస్ సభకు పెద్ద ఎత్తున టిఆర్ఎస్ నాయకులు తరలి రావాలని కామారెడ్డి మండల చినా మల్లారెడ్డి గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు వడ్ల లక్ష్మీనారాయణ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు గంగాధర్ రావు వడ్ల శ్రీనివాసులు అన్నారు శనివారం చిన్న మల్లారెడ్డి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు వచ్చేది టీఆర్ఎస్ ప్రభుత్వమేనని కేసీఆర్ సభను విజయవంతం చేయాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని వారు పేర్కొన్నారు ప్రజలందరికీ కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు అమలు చేసిన తీరు గుర్తించుకుంటున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని వారు ఆరోపించారు ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థుల విజయం ఖాయం అన్నారు కేసీఆర్ తలపెట్టిన ఈ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని వారు ఈ సందర్భంగా కోరారు.

### ఉదయం 6 నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత

**సూర్య నిజాంసాగర్**

నేడు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మల్లూరు, నర్సింగ్ రావు పల్లి సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ మోహన్ శనివారం సాయంత్రం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా సబ్ స్టేషన్ల ల పరిధిలోని గ్రామాల ప్రజలు సహకరించాలని ఆయన ప్రజలను కోరారు.

## వక్ఫ్ సవరణ బిల్లు పేద ముస్లింల అభివృద్ధి కోసమే, వక్ఫ్ ఆస్తులకు అనుభవిస్తున్న ముస్లిం అగ్ర నాయకులే

**- బిజెపి పట్టణ అధ్యక్షుడు అగల్ దివిటీ రాజేష్.**

**- బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ మర్రి బాలకిషన్**

**సూర్య ఎల్లారెడ్డి**



దేశంలో రైల్వే భూములు వేల ఎకరా లు వక్ఫ్ చేతిలో ఉందని 77 వేల ఎకరాల భూమి తెలంగాణలో ఉన్నాయన్నారు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో శనివారం బిజెపి పట్టణ అధ్యక్షుడు అగల్ దివిటీ రాజేష్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు , ఆయన మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో తిరువలపల్లి అనే ఊరు మొత్తం అక్రమనం లో ఉందని, భూముల నుండి దేశం మొత్తం కేవలం 160 కోట్ల ఆదాయాన్ని మాత్రమే చూపిస్తున్నారని పేర్కొన్నారు, అనంతరం స్టేట్ కౌన్సిల్ మెంబర్ మర్రి బాలకిషన్ మాట్లాడుతూ పార్లమెంట్లో ఈ వక్ఫ్ సవరణ అనంతరం 12 వేల కోట్ల ఆదాయాన్ని భారత ప్రభుత్వం ఈ దేశం లో ఉన్నటువంటి పేద ముస్లింల అభివృద్ధి కోసం వినియోగిస్తామని చెప్పి ఈ మాట ఇవ్వడం జరిగిందనీ వక్ఫ్ భూములు కేవలం ముస్లిం అగ్ర నాయకుల చేతుల్లో మాత్రమే ఉన్నాయి వీరు మాత్రమే ఈ భూముల నుండి ఆదాయాన్ని పొందుతున్నారని దుయ్యబట్టారు ఈ భూములు ప్రభుత్వం పరం చేస్తూ వక్ఫ్ ఆస్తుల నుండి వచ్చిన ఆదాయాన్ని దేశ అభివృద్ధి కోసం పేద ముస్లింలు అభివృద్ధి కోసం వినియోగిస్తారని అన్నారు, వక్ఫ్ భూముల విషయంలో పేద ముస్లింలు ఆధైర్య పడవద్దు అని సూచించారు, పలు రాష్ట్రాల్లో బిల్లు గురించి తెలిసినటువంటి ముస్లింలందరూ మోడీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ వక్ఫ్ భూముల నుండి లాభాలు పొందుతున్న వారు మాత్రమే పనికట్టుకుని ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారు, పేద ముస్లిం ప్రజలు ఇది గమనించాలని కోరారు ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ మర్రి బాలకిషన్ ,బిజెపి మండల అధ్యక్షులు నర్సింలు, బిజెపి పట్టణ అధ్యక్షులు రాజేష్,మండల ప్రధాన కార్యదర్శి నరేష్ పికె, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు శంకర్, బిజెపి నాయకులు కొండం గారి (పేలాల ) రాములు, శివ, గజనంద్, పండరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీరుస్తున్న నాయకుడు నిట్టూ వెంకట్రావు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 35 వ వార్డు 12వ వార్డులు గత 20 రోజులుగా ప్రజలకు మంచినీటితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విషయం తెలుసుకున్న కామారెడ్డి జిల్లా ఆర్య క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షులు సర్పంచ్ల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు నిట్టు వెంకట్రావు స్పందించారు.స్వంత వాటర్ ట్యాంకర్ ద్వారా ప్రజలకు మంచినీటిని అందించి ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు. ఎటువంటి అధికారం లేకున్నా ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతో మంచినీటి సరఫరా చేస్తున్న వెంకట్రావును వార్డు ప్రజలు అభినందిస్తున్నారు. అంతే కాకుండా గతంలో సర్పంచ్ గా దేవునిపల్లి అభివృద్ధికి ఎంతో కృషి చేసిన ఘనత ఉన్నది. దేవునిపల్లి పదవ వార్డు 35 వ వార్డు 12వ వార్డు లలో సిసి రోడ్లు డ్రైనేజీలు మంచినీటి సమస్య తీర్చడంలో నిట్టు వెంకటరావు ముందున్నారు. ఆయన గతంలో దేవనపల్లికి సర్పంచ్ చేసిన విషయం తెలిసిందే ఈ కార్యక్రమంలో వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

**సూర్య మాక్లూర్**



ఇంటర్మీడియట్ ఫలితాల్లో తెలంగాణ గురుకుల విద్యార్థులు ప్రతిభ చాటారు. మహాత్మ జ్యోతి భపులే గురుకుల జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 92.25% మంది ఉత్తీర్ణత సాధించారు.116 మంది విద్యార్థులకు గాను 80 మంది విద్యార్థులు ఏ గ్రేడ్ సాధించారు.ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన మహేశ్వరి ఎంపీసీ మొదటి సంవత్సరం విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంక్,శృతిక నాల్గవ ర్యాంక్,విగ్నేశ్వరి సీఈసీ మొదటి సంవత్సరం విద్యార్థి 8వ,ర్యాంక్ సాధించారు.ప్రతిభ చాటిన విద్యార్థులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సన్మానించి 10 వేల రూపాయలను బహుమతిగా అందించారు. బీసీ,ఎస్సీ గురుకుల సెక్రటరీ సైదులు,అలుగు వర్షిని,మహాత్మ జ్యోతి బాపులే ప్రిన్సిపాల్ స్వప్న ప్రత్యేకంగా అభినందించారు.

# జిల్లా వ్యాప్తంగా పహల్గామ్ సంఘటన పై వెల్లువెత్తుతున్న నిరసనలు

**సూర్య మోర్తాడ్**

కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన అమానుష సంఘటన పై నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామ గ్రామాన బంద్ పాటిస్తూ, కొవ్వొత్తుల ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు చేపడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి నిరసనల పర్వంలో కొత్త పుంతలు కనిపిస్తున్నాయి. గతంలో జిల్లాలో కనిపించిన విధంగా ఉగ్ర మూలాల విషయంలో ఇంటెలిజెన్స్ వర్గాలు పోలీసులు కూడా పూర్తిస్థాయి నిఘా పెంచినట్లు తెలుస్తోంది. టెర్రరిస్టులు పహల్గామ్ లో 28 మంది హిందువులపై జరిపిన దారుణ మరణకాండ అందర్నీ కలచి వేసిందనే చెప్పవచ్చు. ఇలాంటి సంఘటనలు గతంలో ఎన్నో జరిగిన, ప్రస్తుతం వస్తున్న స్పందన లాగా ఎప్పుడు కనిపించలేదు. కేవలం మతం ఆధారంగానే కాల్పులు జరిపిన నేపథ్యంలో ఇది ప్రతి హృదయాన్ని కలచివేసింది. పాదాల పారాణి ఆరకముందే కాల్పుల సంఘటనలో మహిళలు వారి భర్తలను కోల్పోయిన విషయం విదితమే. సామాజిక మాధ్యమాల్లో ఈ ఫోటోలు విరివిగా ప్రసారం కావడంతో చిన్న పెద్ద ఆడ మగా అనే తేడా లేకుండా కన్నీరు పెట్టిన సందర్భాలు గ్రామాల్లో కోకొల్లలు. ఆ దారుణ మారణకాండ



పైనే ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అలాంటి ముష్కరులను కఠినంగా శిక్షించాలని, ప్రతి ఒక్క భారతీయుడు కోరుకుంటున్నాడు. వారికి సహకరించిన వారిని పూర్తిగా తుద ముట్టించాలనే డిమాండ్ పెరుగుతోంది. పహల్గామ్ సంఘటన ప్రజల హృదయాలను ఎంత కలిసి వేసిందో అర్థం చేసుకోవచ్చు. గతంలో జిల్లా ప్రజలు ఎన్నో నిరసన ప్రదర్శనలను చూసినప్పటికిని ప్రస్తుతం జరుగుతున్న నిరసన ప్రదర్శనలో మాత్రం అందరూ ఏకతాటిపైనే నినాదాల హోరు చూపిస్తున్నారు. కమ్మర్పల్లి, మోర్తాడ్, ఏర్గట్ల, భీమ్గల్, వేల్పూర్, లాంటి మండలాల్లో స్వచ్ఛందంగా బందును పాటించి, నిరసనలు వ్యక్తం చేశారు. మైనార్టీ సోదరులు కూడా శుక్రవారం నాడు వారి ప్రార్థనల అనంతరం నిరసన ర్యాలీలను నిర్వహించారు. మోర్తాడ్ లో సంఘటన జరిగిన అదే రోజు రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ కూడా చేపట్టారు. టీవీల్లో వచ్చే సీరియల్ కంటే ప్రజలు వార్తలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారంటే పహల్గామ్ సంఘటన ఎంత మేర ప్రజల గుండెల్ని తాకిందో అర్థం చేసుకోవచ్చు. అదే సమయంలో జిల్లాలో ఉగ్ర మూలాలు కనుక ఏమైనా ఉంటే వెంటనే వాటిని తుదిముట్టించాలని, డిమాండ్ కూడా గ్రామాల్లో గట్టిగానే వినిపిస్తుంది. గుజరాత్ లో దాదాపు 1000 మంది బంగ్లాదేశ్ కు చెందిన అక్రమ చొరబాటుదారులను గుర్తించి వారందరినీ పంపించి వేస్తున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం కూడా గట్టి నిఘా పెంచి విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని, చాలామంది అభిప్రాయపడుతున్నారు. రహదారులపై వాహనాల తనిఖీలను పెంచాలని, గ్రామాల్లో కూడా పోలీసులు కార్బన్ సెర్చ్ లాంటి కార్యక్రమాలు చేపడితే బాగుంటుందనే అభిప్రాయలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. అందరూ సంయమనం పాటించాలని, అనుమానితులు ఎవరు కనిపించిన నేరుగా పోలీసు శాఖ కు సమాచారం అందించాలని, పోలీస్ అధికారులు కోరుతున్నారు.

## భీమ్‌గల్ లో వీహెచ్పీ బంద్ విజయవంతం

**సూర్య,భీమ్‌గల్**



కాశ్మీర్ లో ఉగ్రవాదులు హిందువులపై దాడులు చేసి చంపడాన్ని నిరసిస్తూ విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతం అయ్యింది. విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం బంద్ పాటించాలని ఇచ్చిన పిలుపుకు వ్యాపారులు, ప్రైవేట్ వాహనాల వారు పూర్తిగా సహకరించారు. బంద్ ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగింది. బంద్ సందర్భంగా పట్టణం నిర్మానుష్యంగా మారింది. జనం కూడ సాయంత్రం వరకు బయటకు రాలేదు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో టెంట్ వేసి కూర్చున్నారు. ఉగ్రవాదుల దాడుల్లో అసువులు బాసిన వారికి నివాళులు అర్పించారు. ఇప్పటికైనా కులాలను పక్కన పెట్టి హిందువులు ఏకం అవ్వాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఉగ్రవాదులకు వంత పాడే వారు ఎవరైనా సరే వారిని నిలదీయాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు పిలుపునిచ్చారు.దేశంలో పాకిస్తాన్, బాంగ్లాదేశ్ లకు చెందిన వారితో పాటు అక్రమంగా దేశంలోకి చొరబడిన రోహ్యింగా లను తన్ని తరిమి వేయాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమం విశ్వహిందూ పరిషత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నిరుపేదల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ లక్ష్యం

## వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి

**సూర్య,బీర్కూర్**



నిరుపేదల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ యొక్క ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క నిరుపేద పూరి గుడిసెలో నివసించకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు పడకల గదుల ఇంటి నిర్మాణం చేపట్టి వారి కళ్లల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. తన నివాసంలో బీర్కూరు మండలానికి చెందినటువంటి రెండు పడకల ఇళ్ల లబ్ధిదారులను నగదు పంపిణీ చేపట్టారు. 48 మంది లబ్ధిదారులకు 37,70,935 రూపాయల నగదును మరియు ఇంటి నిర్మాణానికి చేపట్టినటువంటి బిల్లు చెక్కులను పంపిణీ చేశారు. త్వరలోనే మిగతా లబ్ధిదారులకు కూడా నగదు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిలకేశ్వరి రఘు, మాజీ ఎంపీటీసీ సందీప్ పటేల్, నాయకులు బోయిని శంకర్, శశికాంత్, లాడెగామ గంగాధర్, ఆరిఫ్, కోరేమే రఘు తదితరులు పాల్గొన్నారు.

## లక్కోరాలో మే - డే పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య వేల్పూర్**




టి యు సి ఐ ఆధ్వర్యంలో లక్కోర గ్రామంలోని మే డే పోస్టర్ ఆవిష్కర ణ చేయడం జరిగింది. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రధాని మోడీ వారి నిబంధనలు వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు దేశ కార్మికులంతా పోరాడి 40 డిమాండ్లను సాధించుకున్న దృష్ట్యా అందులో నుండి 15 డిమాండ్లను రద్దు చేసిందని మిగతా 25లో నాలుగు యజమానులకు అనుకూలంగా కార్మికులకు వ్యతిరేకంగా చేయడం చాలా సిగ్గుచేటు అన్నారు. పోరాడితే పోయేది లేదు బానిస సంకెళ్లు తప్ప అంటూ నినాదాలు చేస్తూ తమ డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు. ఈనెల 1వ తేదీన ఆర్మూర్లో జరగనున్న మేడే కార్యక్రమానికి బీడీ కార్మికులు తేగలరు. బట్టి కార్మికులు ఇతర పరిశ్రమ కార్మికులు అందరూ హాజరై తమ డిమాండ్లను తెలియజేస్తూ మేడే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. గ్రామంలోని మే డే పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రధాని మోడీ వారి నిబంధనలు వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు దేశ కార్మికులంతా పోరాడి 40 డిమాండ్లను సాధించుకున్న దృష్ట్యా అందులో నుండి 15 డిమాండ్లను రద్దు చేసిందని మిగతా 25లో నాలుగు డిమాండ్లను యజమానులకు అనుకూలంగా కార్మికులకు వ్యతిరేకంగా చేయడం చాలా సిగ్గుచేటు అన్నారు. పోరాడితే పోయేది లేదు బానిస సంకెళ్లు తప్ప అంటూ నినాదాలు చేస్తూ తమ డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు. ఈనెల 1వ తేదీన ఆర్మూర్లో జరగనున్న మేడే కార్యక్రమానికి బీడీ కార్మికులు తేగలరు. బట్టి కార్మికులు ఇతర పరిశ్రమ కార్మికులు అందరూ హాజరై తమ డిమాండ్లను తెలియజేస్తూ మేడే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు

### రాజీవ్ యువ వికాస్ పథకం ఆన్లైన్ చేసుకున్న

## దరఖాస్తు ఫారాలు ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలి

**- ఎంపీడీవో ప్రభాకర్ చారి**

**సూర్య నాగిరెడ్డిపేట్,**



రాజీవ్ యువ వికాస్ పథకం కోసం ఆన్లైన్ చేసుకున్న దరఖాస్తు ఫారాలు ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీవో ప్రభాకర్ చారి తెలిపారు. మండలంలో మొత్తం 1381 మంది దరఖాస్తులు చేసుకున్నారని అందులో 969 మంది మాత్రమే దరఖాస్తులు ఎంపీడీవో కార్యాలయంలో అందజేస్తారని మిగతావారు దరఖాస్తు ఫారాలు ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలన్నారు.

## ఏకరూప దుస్తులు కుట్టేందుకు ముందుకొచ్చిన ఐకేపీ

**సూర్య రాజంపేట**



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టేందుకు ఐకేపీ సిబ్బంది ముందుకొచ్చారు. ఈక్రమ ంలో, శనివారం రాజంపేట మండల విద్యా వనరుల కేంద్రానికి (ఎంఆర్సీ) అవసరమైన వస్త్రాలను తీసుకువచ్చి ఎంఈఓ పూర్ణచందర్ ఆధ్వర్యంలో ఐకేపీ సిబ్బందికి అందజేశారు. ప్రభుత్వం అందించిన మెటీరియల్‌ను ఉపయోగించి వారు విద్యార్థుల కోసం ఏకరూప దుస్తులు కుట్టేందుకు సిద్ధమయ్యారు.పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే సమయానికి ఈ దుస్తు లు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంఈఓ సూచించారు. విద్యార్థులకు సమయానికి యూనిఫాంలు అందించాలన్న లక్ష్యంతో ఐకేపీ మహిళలు నిరంతరం కృషి చేస్తున్నారు. తమ సామర్థ్యాన్ని ప్రజల సంక్షేమా నికి ఉపయోగించుకోవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఐకేపీ బీఎంసీ ప్రాజెక్టు మేనేజర్‌తో పాటు టైలరింగ్ నిపుణులు కూడా పాల్గొన్నారు. చదువుతో పాటు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించ డంలో ఒక భాగంగా యూనిఫార్ముల పంపిణీకి ప్రాధాన్యత ఇచ్చారు. ప్రభుత్వం చేపట్టిన ఈ చర్య విద్యార్థుల్లో సమానత్వ భావన పెంపొందిం చేందుకు దోహదపడుతుందని అధికారులు తెలిపారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

**సూర్య వేల్పూర్**



మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో గేదె మరియు గోజాతి పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు ఇవ్వడం జరిగింది అని డాక్టర్ సంతోష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సకాలంలో గాలికుంటు నివారణ టీకాలు వేసుకోవాలని వారు సూచనలు చేశారు. ఈ వ్యాధికి గురి అయిన జీవాలు తీవ్రమైన జ్వరంతో బాధపడుతు నోటి లొ పుండ్లు ఏర్పడి చొంగ కారడం డెక్కల మధ్య పుండ్లు అయి పశువులు కుంటుంత నడవడం పాలిచ్చే పశువులలో పాల దిగుబడి తగ్గడం, చుడి పశువులలో గర్భస్రావం జరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి అని కావున ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పకుండా పాడి రైతులు అందరూ ఈ గాలికుంటు టీకాలు వేసుకొని ఈ వ్యాధిని మన రాష్ట్రం నుండే కాకుండా దేశం నుంచి కూడా తరిమివేయాలని ఇందులో రైతుల సహకారం కూడా కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సురేష్ , గంగాధర్, మౌలానా, దయానంద్, బాబూలాల్, గోపాలమిత్ర, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

### రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యాన్ని

## సకాలంలో కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశం

**- జిల్లా కలెక్టర్ఆశీష్ సన్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం దోమకొండ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను కలెక్టర్ పరిశీలించారు. అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున రైతులకు టార్పాలిన్స్ అందజేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటది వెంటనే మిల్లులకు తరలించాలని అన్నారు. ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలు, కొనుగోళ్లు జరిగిన వాటి వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, నీడ, వంటి ఏర్పాట్లు చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, మండల ప్రత్యేక అధికారిని జ్యోతి, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పడగల్ లో ర్యాలీ

**వేల్పూరు**



పడగల గ్రామంలో వివిధ యువజన సంఘాలు మరియు పార్టీలకతీతంగా జమ్ము కాశ్మీర్లో జరిగిన సంఘటనకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. పాకిస్తాన్ ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. గ్రామంలోని గాంధీ విగ్రహం నుండి నుండి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన విధుల గుండా అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ర్యాలీలో గ్రామంలోని వివిధ కుల సంఘాల సభ్యులు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మేడే ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని జయప్రదం చేయుండ

## - ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా పిలుపు

**సూర్య మోర్తాడ్**

మే 1న జరప తలపెట్టిన ప్రపంచ కార్మికుల 139వ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని (టి యు సి ఐ ) ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా పిలుపుమేరకు మండల కేంద్రంలో జిల్లా నాయకురాలు జి.జమున (ఏఐపికేఎంఎస్ )జిల్లా అధ్యక్షులు జి. కిషన్ లు పోస్టర్ ను ఆవిష్కరించారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం జమున, కిషన్ లు ఒక ప్రకటన విడుదల చేశారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 1886 కంటే ముందు 18 గంటల నుండి 20 గంటల పని దినాలు కార్మికులకు ఉండేవన్నారు. పని దినాలు తగ్గించుకోవడం కోసం దేశవ్యాప్తంగా ఆనాడు కార్మికులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలియజేశారన్నారు. అమెరికాలోని చికాగో నగరంలో అప్పటి




ప్రభుత్వం కార్మికులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపారన్నారు. కాల్పుల్లో ఒక కార్మికుడు చనిపోతూ తన చొక్కాను చింపి తన శరీరం నుండి కారుతున్న రక్తంలో ముంచి ఎగరేసిన జెండానే ఈ ఎర్ర జెండా అని అన్నారు. ఇప్పటికీ ఆరోజు జరిగిన సంఘటన విషయాలను కార్మికులు మరిచిపోలేరన్నారు. ఆరోజు కార్మికులు పోరాడి సాధించి పెట్టిన 8 గంటల పని దినాన్ని ప్రస్తుతం 10 నుండి 12 గంటల వరకు మన దేశ ప్రధాని పెంచడం జరిగిందన్నారు. కార్మికులపై చూపిన నిర్లక్ష్యం వల్ల నేడు కార్మికులు శ్రమదోపిడికి గురి అవుతున్నారని ప్రకటనలో తెలిపారు. అలాగే అనేక సంవత్సరాల పాటు పోరాటాలు చేసి 44 చట్టాలను సాధించుకుంటే అందులో నుండి 15 చట్టాలను అడ్రస్ లేకుండా చేశారని ప్రకటనలు ఆరోపించారు. మిగతావి 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చేశారన్నారు. కార్మికులకు ఎలాంటి సెక్యూరిటీ లేకుండా చేశారన్నారు. మే 1న జరపబోయే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు, బీడీ కార్మికులు, బీడీ ప్యాకర్స్, బీడీ చార్టర్స్, బట్టి కార్మికులు, వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నక్క, నరసయ్య, రాజేశ్వర్, దుర్గయ్య, సువర్ణ, లత, గంగాధర్, మజీద్, భాజన్న, గంగు, ముత్తెన్న, దేవన్న, సురేందర్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## మెల్లకుంట తండాలో జోన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య, నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ సొసైటీ ఆధ్వర్యంలో మెల్లకుంట తండాలో జోన్నల కొనుగోలు కేంద్రాన్ని శనివారం సొసైటీ అధ్యక్షుడు ఆకిడి గంగారెడ్డి ప్రారంభించారు. ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు రజిత వెంకట్ రాంరెడ్డి,మండల కాంగ్రెస్ తో కలిసి సొసైటీ అధ్యక్షుడు గంగారెడ్డి జోన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. తాండూరు సొసైటీ పరిధిలోని వివిధ గ్రామాల రైతులు జోన్న పంటను సాగు చేస్తున్నడంతో సొసైటీ ఆధ్వర్యంలో జోన్న ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం గంగారెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో క్వింటాల్ జొన్నలకు రూ " 3371 ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన జోన్నలను కొనుగోలు కేంద్రం లో విక్రయించి గిట్టుబాటు ధర పొందాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షుడు బాబురావు ,డైరెక్టర్లు సంగయ్య, కిషన్ నాయక్ ,బన్సీ నాయక్ , సొసైటీ సీఈవో మురళి, మండల కాంగ్రెస్ నాయకులు రాంచంద్రా రెడ్డి, వాసురెడ్డి, కృష్ణారెడ్డి ,వర్జియా నాయక్ ,వసూరాం తదితరులు పాల్గొన్నారు.

### 28 న నిజాంసాగర్, మహమ్మద్ నగర్ లలో

## భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు

**సూర్య నిజాంసాగర్**

ఈనెల 28న నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాల్లో నూతన భూభారతి చట్టం 2025 పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు నిజాంసాగర్ తహసీల్దార్ బిక్షపతి, మహమ్మద్ నగర్ తహసీల్దార్ సవాయి సింగ్ లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం నిజాం సాగర్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉదయం 10 గంటలకు భూభారతి కొత్త రెవెన్యూ చట్టం 2025 పై అవగాహన సదస్సు ఉంటుందని, మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈ సదస్సు ఉంటుందని ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ మరియు బాన్సువాడ సబ్ కలెక్టర్, లతోపాటు ఇతర ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు రైతులు ప్రజలు పాల్గొంటారన్నారు ఈ సదస్సులకు ఆయా మండలాల్లోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సులను విజయవంతం చేయాలన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**సూర్య వేల్పూర్**




వేల్పూర్ మండలం పచ్చల నడుకుడా గ్రామంలో అనారోగ్య రీత్యా ఆస్పత్రిలో చికిత్స పొందిన కోడె దినేష్ కు సీఎం ఆర్థిక సహాయం నుండి మంజూరు అయిన 20వేల రూపాయల చెక్కును కాంగ్రెస్ నాయకులు ఆయన భార్య వనిత కు అందజేశారు . ఇట్టి చెక్కు సునీల్ రెడ్డి అన్వేష్ రెడ్డి గారి సహకారంతో మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టక్కరి గంగాధర్, నర్సయ్య, లింగేశ్వర్, నెహ్రూ, రమేష్, చిన్న ముత్తన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు అచ్చంపేట్ మోడల్ స్కూల్లో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష

**సూర్య నిజాంసాగర్**

ఆదివారం నిజాంసాగర్ మండలంలోని అచంపేట్ మోడల్ స్కూల్లో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కార్తీక సంధ్య తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులను తల్లిదండ్రులు సకాలంలో పాఠశాలకు విద్యార్థులను తీసుకువచ్చి పరీక్షలు రాసే విధంగా చూడాలని ఆమె కోరారు. ఆరవ తరగతిలొ ప్రవేశానికి పరీక్ష రాసే విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు పరీక్ష ఉంటుందని, 7 వ తరగతి నుండి 10వ తరగతి లలో ప్రవేశానికి పరీక్ష రాసే విద్యార్థులకు మధ్యాహ్నం రెండు గంటల నుండి 4 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు.

## గోపాల్ పేట్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలోని గోపాల్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005 06 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు శనివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. సుమారు 20 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ద్వారా తిరిగి ఒకే చోట కలిసి తము విద్యార్థి దశలో పాఠశాలలో చదువుకున్న పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసిన అప్పటి ఉపాధ్యాయులు రామ్మూర్తి ,గులాం అహ్మద్, వెంకటరమణ, గోవర్ధన్ రెడ్డి ,మాణిక్యం, నాగేశ్వరరావు,మహేష్ గౌడ్, నరేష్ ,పద్మావతి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భైరవ ప్రసాద్,సూరాజ్ బిన్నీ, కిష్టయ్య , ప్రవీణ గౌడ్,శాబోద్దిన్,ప్రశాంత్, గోపాల్,ప్రేమ్ కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన వంక లింగం అనే వ్యక్తి మృతి చెందడంతో విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన హరిజనవాడ కులస్తులు మృతుడి అంతక్రియల ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం కావడంతో బాధిత కుటుంబ సభ్యులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మృతుని కులస్తులు ఉన్నారు

## పడగల్ లో ర్యాలీ

**వేల్పూరు**

పడగల గ్రామంలో వివిధ యువజన సంఘాలు మరియు పార్టీలకతీతంగా జమ్ము కాశ్మీర్లో జరిగిన సంఘటనకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భ ంగా పాకిస్తాన్ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. పాకిస్తాన్ ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. గ్రామంలోని గాంధీ విగ్రహం నుండి నుండి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన విధుల గుండా అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ర్యాలీలో గ్రామంలోని వివిధ కుల సంఘాల సభ్యులు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు

## -ఎంపీడీవో నరేష్

**సూర్య,లింగంపేట్**



అర్హులకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని ఎంపీడీవో నరేష్ అన్నారు. శనివారం లింగంపేట మండలంలోని కన్నాపూర్,కోమటిపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరైన ఇండ్ల సర్వే చేస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి సిబ్బంది వద్దకు వెళ్లి సర్వే ఏవిధంగా చేస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న వారి కుటుంబ పరిస్థితులు కుటుంబ సభ్యుల సంఖ్య, వృత్తి,భూమి వివరాలు తోపాటు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.పేదలకు ఇందిరమ్మ ఇల కచ్చితంగా వస్తాయని కచ్చితంగా వస్తాయన్నారు. గుడిసెలు ఉన్నవారికి రేకులను వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు లబ్ధిదారులు ముందుకు వచ్చినట్లయితే సకాలంలో పనులు ప్రారంభిస్తామన్నారు. వీరి తోపాటు లింగంపల్లి కురుదు గ్రామంలో ఎంపీఓ మలహరి సర్వే చేపట్టారు.వీరి వెంట గ్రామపంచాయతీ కార్యదర్శులు భవాని,ఇందిరమ్మ కమిటీ సభ్యులు సురేందర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్,గ్రామస్తులు ఉన్నారు.

# నాగిరెడ్డిపేట్ లో కొవ్వొత్తుల ర్యాలీ

## - ఉగ్ర వాదుల దాడి పై తీవ్ర నిరసన

**సూర్య ,నాగిరెడ్డి పేట్**



జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపైన ఉగ్రవాదులు చేసిన దాడిని మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజలు తీవ్రంగా ఖండించారు. శనివారం రాత్రి నల్ల బ్యాడ్జీలు ధరించి మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ఘటనలో అమరులైన వారికి శాంతి చేకూరాలని అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలని, ఉగ్ర దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, ఉగ్ర దాడిని ప్రతి భారతీయులు ఖండించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాంచంద్రా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహారెడ్డి , షాహిద్ పాషా, ఇమామ్, గులాం హుస్సేన్,సాయగౌడ్, శివకుమార్,వెంకయ్య , సంతోషం, కలీం, తదితరులు పాల్గొన్నారు.

# వేల్పూర్ లో ర్యాలీ

**సూర్య వేల్పూరు**



మండల కేంద్రంలో వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్లో జరిగిన సంఘటనకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గ్రామంలోని చావిడి నుండి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన విధుల గుండా అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ర్యాలీలో గ్రామంలోని వివిధ కుల సంఘాల సభ్యులు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రజితోత్సవ సభకు వేలాదిగా తరలి రావాలి

**సూర్య- బిక్కనూర్**



టిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేడు ఆదివారం వరంగల్ జిల్లా ఎల్కతుర్తి క్రాస్ రోడ్ లో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, సానుభూతిపరులు అభిమానులు తరలివచ్చి బిఆర్ఎస్ సత్తా చాటాలని సూచించారు.

## ప్రజల దాహార్తిని తీరుస్తున్న నాయకుడు నిట్టూ వెంకట్రావు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 35 వ వార్డు 12వ వార్డులు గత 20 రోజులుగా ప్రజలకు మంచినీటితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విషయం తెలుసుకున్న కామారెడ్డి జిల్లా ఆర్య క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షులు సర్పంచ్ల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు నిట్టు వెంకట్రావు స్పందించారు.స్వంత వాటర్ ట్యాంకర్ ద్వారా ప్రజలకు మంచినీటిని అందించి ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు. ఎటువంటి అధికారం లేకున్నా ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతో మంచినీటి సరఫరా చేస్తున్న వెంకట్రావును వార్డు ప్రజలు అభినందిస్తున్నారు. అంతే కాకుండా గతంలో సర్పంచ్ గా దేవునిపల్లి అభివృద్ధికి ఎంతో కృషి చేసిన ఘనత ఉన్నది.

# వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ

**- రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా లారీలతో లోడింగ్ అన్ లోడింగ్ తొందరగా చేయాలి**

**- తహసిల్దార్ ప్రేమ్ కుమార్**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల, వెల్లుట్ల పేట, అన్నా సాగర్ , లింగారెడ్డి పేట్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను స్థానిక తహసీల్దార్ ప్రేమ్ కుమార్ శనివారం తనిఖీ చేశారు సింగిల్ విండోల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రలతో పాటు, ఐ డి సి ఎం ఎస్, ఐకెపి ద్వారా నడుస్తున్న కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు తహసిల్దార్ ప్రేమ్ కుమార్, మాట్లాడుతూ రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సిబ్బంది కొనుగోలు కేంద్రాల లో ధాన్యం సేకరించాలని సూచించారు. కొనుగోళ్లకు గన్ని బస్తాలు అవసరమైతే సీఈవో లు మా దృష్టికి తీసుకురావాలని సూచించారు, వాతావరణం దృశ్య లారీలు లోడింగ్ అన్ లోడింగ్ తొందరగా చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఈఓ లకు పలు సూచనలు చేశారు,ఆయన గిరిధవార్ శ్రీనివాస్, సింగిల్ విండో సీఈవోలు, ఐకెపి సిబ్బంది, సింగిల్ విండో కో నుగోలు సెంటర్ల సిబ్బంది వెంట రైతులు పాల్గొన్నారు.









## ఉగ్ర మూలాలు సమూలంగా నిర్మూలించాలి

**సూర్య- బిక్కనూర్**

దేశంలో ఉగ్ర మూలాలను సమూలంగా నిర్మూలించాలని టీజీఏ అధ్యక్షుడు డాక్టర్ దేవేందర్ అన్నారు. శనివారం జమ్మూ కాశ్మీర్ లోని పాహల్గంలో 28 మంది అమాయకపు పర్యాటకులను మత ప్రాతిపదికన కాల్చి చంపడం దుర్మార్గమైన చర్య అని, ఇలాంటి దుర్మార్గమైన చర్యలు దేశంలో ఎప్పుడు జరగలేదని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్ర మూలాలు ఉన్న పాకిస్తాన్ పై దాడి చేసి ఉగ్ర మూలాలను సమూలంగా నిర్మూలించాలని, దేశ ప్రధాని మోడీ నిర్ణయానికి టీజీఏ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆయన చెప్పారు. అంతకుముందు జిల్లా కేంద్రంలో ఉగ్రదాడిలో అమరులైన వారికి శాంతి చేకూరాలని కోరుతూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీజేఏ సభ్యులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వరంగల్ లో జరిగే ఆవిర్బవ సభ ను విజయవంతం చేయాలి

**సూర్య,భీమ్‌గల్**

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్ ) నేడు వరంగల్ లో నిర్వహిస్తున్న రజతోత్సవ (సిల్వర్ జూబ్లీ) భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి , బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు. భీమ్‌గల్ మండల కేంద్రంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నర్సయ్య, భీమ్‌గల్ మండలం, పట్టణం నుండి 14 బస్సుల్లో 700 మంది పార్టీ నాయకులు కార్యకర్తలను తరలించాలని ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఉదయం 9:00 గంటలలోపు ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రతి కార్యకర్త బస్సు లో నే బహిరంగ సభకు తరలిరావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొనకంటి నర్సయ్య, మాజీ ఎంపీపీ ఆర్మూర్ మహేష్, మాజీ జెడ్పిటిసి చౌటుపల్లి రవి, మాజీ జడ్పి కోఆప్షన్ ఎంఏ మోయిజ్, సొసైటీ చైర్మన్ శివసారి నర్సయ్య ,శర్మ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భగత్, కౌన్సిలర్లు బొదిరె నరసయ్య, మూత లింబాద్రి ,మల్లెల ప్రసాద్, సతీష్ గౌడ్, లింగం నాయక్, ఎంఏ రజాక్, పర్సన్ నవీన్, తుమ్మ ముత్తెన్న మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఉగ్ర దాడికి నిరసన మైనార్టీల కొవ్వొత్తుల ర్యాలీ

**సూర్య- నవీపేట్**



జమ్మూ కాశ్మీర్ పహాల్గావ్ ఉగ్ర దాడికి వ్యతిరేకంగా మండల మైనార్టీ యూత్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఉగ్రదాడిలో మృతి చెందిన సుమారు 27 మంది అమరులను స్మరిస్తూ నివాళులర్పించారు. ఉగ్రవాదానికి, పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జామా మసీద్ ముఫ్తి సిరాజ్ మాట్లాడుతూ. పెహల్గామ్ ఉగ్రదాడిని సభ్య సమాజం తీవ్రంగా ఖండిస్తుందిన్నారు. ఈ దాడి సిగ్గుమాలిన చర్యగా సమాజం చూస్తోం దన్నారు. పాకిస్తాన్ అసమర్థ నాయకత్వానికి ఈ ఘటన పరాకాష్ట అని, ప్రశాంతంగా ఉన్న జమ్ము కాశ్మీర్ లో పాకిస్తాన్ నిప్పులు పోస్తుందని మండిపడ్డారు. భారతను దెబ్బతీయాలని చూస్తే పాకిస్తాన్ తప్పక మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని, దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. నాకు ఏడడుగులు నడిచి కనీసం ఏడు రోజులు కాకుండానే తమ సోదరిలాంటి మహిళ జీవితాన్ని నాశనం చేయడం పశువులు చేసే పని అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాబట్టి ఆ దుర్మార్గులను హతమార్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ సాబీర్, జబీర్, తాహేర్, ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో మహిళకు రక్తం అందజేత..

**- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్%అ% బాలు..**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో జ్యోతి కి ఆపరేషన్ నిమిత్తమై ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో దోమకొండ మండల కేంద్రానికి చెందిన ఇంజీరింగ్ విద్యార్థి దీకొండ రోహిత్ అశ్వత్ మానవతా దృక్పథంతో స్పందించి వెంటనే సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలిచారని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. యువత రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడాలని ఆపదలో ఉన్నవారికి రక్తాన్ని అందజేసి ప్రాణదాతలు కావాలని విజ్ఞప్తి చేశారు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 నెంబర్ కు తెలియజేయాలని అన్నారు.

## బడా భీమ్‌గల్ వాసికి ఎల్.ఓ.సి అందజేత

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ మండలంలోని బడా భీంగల్ గ్రామానికి చెందిన ఆకుల గంగనర్సు గుండె ఆపరేషన్ నిమిత్తం రూ 225000 ఎల్వోసీ ని అందజేశారు. బాధితురాలు గుండె ఆపరేషన్ కొరకు ఆర్థిక సహకారం ప్రభుత్వం ద్వారా అందించాలని ఈరవత్రి అనిల్ ను సంప్రదించడం జరిగింది. బాధితురాలి విజ్ఞప్తి మేరకు చొరవ తీసుకున్న ఈరవత్రి అనిల్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య సహాయం కొరకు ఎల్వోసీ అందించారు. ఎల్వోసీ అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఈరవత్రి అనిల్ కు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రభుత్వ పథకాల్లో వికలాంగులకు ఐదుశాతం రిజర్వేషన్లుకల్పించాలి

**సూర్య - బాన్సువాడ**

ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం పథకంలో వికలాంగులకు ఐదుశాతంరిజర్వేషన్లుకల్పించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు గంగాధర్ చారి డిమాండ్ చేశారు. శనివార సబ్ కలెక్టర్ కార్యాలయంలో డీఏఓ సువర్ణకు వినతిపత్రం అందజేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వికలాంగులకు ప్రత్యేక శ్రమ శక్తి సంఘాలను ఏర్పాటు చేసి 150 రోజులు పని కల్పించాలని, వికలాంగులకు అంత్యో దయ రేషన్ కార్డు జారీ చేయాలని కోరారు. బాన్సువాడ కేంద్రంగా వైకల్య ధ్రువీకరణ పత్రాల జారీ కోసం సదరం క్యాంపు నిర్వహించా లన్నారు. బాన్సువాడ, పిట్లం, బిచ్కుంద, నిజాంసాగర్ ఆర్టీసీ షాపింగ్ కాంప్లెక్స్ లో ఐదు శాతం వికలాంగులకు కేటాయించాలని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో బస్వయ్య, సంగప్ప, గంగారాం, సంగ్రామ్, రవీందర్, సంగవ్వ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ

**సూర్య, భీమ్‌గల్**

కాశ్మీర్ టెర్రరిస్ట్ దాడుల్లో మృతి చెందిన హిందువుల ఆత్మలకు శాంతి చేకూరాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొదిరే స్వామి అన్నారు. శనివారం రాత్రి కాశ్మీర్ మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీ అనంతరం మౌనం పాటించి నివాళులు అర్పించారు. పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ర్యాలీ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్శ అనంత్ రావు, గోపాల్ నాయక్, కుంట రమేష్, నాగేంద్ర బాబు, కల్పన, వాక మహేష్, మల్లెల లక్ష్మణ్, నల్లూరి శ్రీనివాస్, సతీష్, నవీన్, కృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## కోమన్ పల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభోత్సవం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం కోమన్ పల్లి గ్రామంలో 15 లక్షల రూపాయల సిసి రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు అయినందున ఇట్టి పనులను కాంగ్రెస్ నాయకులు యువజన విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సచిన్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రవీణ్ ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు నరేష్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నారాయణ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ప్రారంభించారు .ఇట్టి నిధులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ముత్యాల సునీల్ రెడ్డి మంజూరు చేయించినట్లు తెలిపారు. నిధులు మంజూరు చేయించిన సునీల్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ తరఫున గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.